




T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను

Web Site : akankshanews.com

M: akankshanewsdaily@gmail.com

ఆకాంక్ష దైలీ దినపత్రిక

స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121

చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్స్‌రెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 04 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00

## ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ




టెక్ టైకూన్, టెస్లా బాస్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ శాఖ అధిపతి ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో

2 లో

## దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

**- రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి**

**- కర్నాటక సిఎం సిద్దరమాయ్యకు రాహుల్ లేఖ**



న్యూఢిల్లీ,ఏప్రిల్18: ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యావ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన

2 లో



## లొంగిపోయిన 33 మంది నక్సల్స్

సుక్మా, ఏప్రిల్ 18 : వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారం నాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ.49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్

2 లో

## జపాన్ పర్యటనలో భారీ పెట్టుబడుల సాధన

**- రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు**

**- సిఎం రేవంత్ సమక్షంలో కుదరిని ఒప్పందం**




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 18 : జపాన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులను సాధించింది. రూ. 10,500 కోట్లతో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఎన్‌టీటీ- డేటా, నెయిసా సంస్థలు సంయుక్తంగా ఈ డేటా సెంటర్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. టోక్యోలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందాలపై ప్రభుత్వ అధికారులు, సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. మరోవైపు రుద్రారంలో రూ.562 కోట్లతో మరో పరిశ్రమ ఏర్పాటుకు తోషిబా ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలోనే తోషిబా అనుబంధ సంస్థ టీటీడీఐ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలకు ఈ ఒప్పందం జరిగింది. రుద్రారంలో ఇప్పటికే ఈ సంస్థ రెండు ఫ్యాక్టరీలను నిర్వహిస్తోంది. ఈ భారీ పెట్టుబడులపై సీఎం రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పెట్టు-బడులు వస్తున్నాయి. తెలంగాణలో సింగిల్ విండో అనుమతులను ప్రభుత్వం ఇస్తోంది. నిపుణులు ఉన్నందున ఏఐ డిజిటల్ సేవల్లో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తోంది. ఎన్‌టీటీ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ స్థానం సుస్థిరంగా ఉ

2 లో




## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

**- మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా**

**- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి**



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, ఏప్రిల్ 18 : ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల

2 లో

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి

- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం



2 లో

## కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు

**- పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం**

**-నగరంపై క్యుములోనింబస్ మేఘాలు ఆవరణ**




హైదరాబాద్, ఏప్రిల్ 18 : హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్ నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీ పట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమ లగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్ గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్ నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరిం చింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ట్యాంక్ బండ్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వెళ్లే రోడ్డులో చెట్టు కూలిపోయి.. వాహనాలు భారీగా నిలిచిపోయాయి. లంగర్ హౌస్ బాపునగర్ కాలనీలో చెట్టు కూలి.. రెండు విద్యుత్

2 లో

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్...

మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నా రు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు- వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.



## ఉపాధి కూలీలకు రవాణా చార్జీలను ఇవ్వాలి

### - నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లి పనిచేసిన గిట్టుబాటు గాని కూలి

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్

మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : మంథని మండలం మైదుపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు నాలుగు కిలో మీటర్లు నడిచి వెళ్లి అడవి ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నారని వారికి రవాణా చార్జీలను ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉపాధి హామీ పని చేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి అక్కడ పనిచేస్తున్న మహిళలతో మాట్లాడి వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పనిముట్లైన పార గడ్డపార తట్టలు కూలీలే కొనుకుంటున్నారని ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. నాలుగు కిలోమీటర్లు పోయి వచ్చే క్రమంలో ప్రమాదాలు జరుగుచున్న అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పని ప్రదేశంలో కలిస సౌకర్యాలు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఉపాధి కూలీలకు రవాణా చార్జీలను ఇచ్చి రెండు నెలల కూలీల డబ్బులు విడుదల చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల నాలుగు నెలల వేతనాలు ఇవ్వాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తూండ్ల కనకయ్య తమ్మిశెట్టి మల్లయ్య ఇసంపల్లి శ్రీనివాస్ పంతంగి లక్ష్మి పెట్టం పుష్ప తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి




కామారెడ్డి(ఆకాంక్ష న్యూస్) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బుచ్చయ్య తన విధులు ముగించుకుని బాన్సువాడకు తన బైక్ పై వెళ్తుండగా పిట్లం మండలంలోని సిద్దాపూర్ గ్రామ శివారులోని చెరువు కట్ట వద్ద రోడ్డు పక్కన గల ఈత చెట్టుకు ఢీకొని చాతికి, తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు. బుచ్చయ్య మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

హైదరాబాద్, ఏప్రిల్ 18 : తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్‌తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడు తున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు, మతాలు పంచాయతీ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకురా అంటూ సవాల్ చేశారు. దిగజారుడు భాష రాజకీయాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రానికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్నబియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు.

వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు. గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

## ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ

మాట్లాడారు. టెక్ టైకూన్, టెస్లా బాస్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ శాఖ అధిపతి ఎలాన్ మస్క్ తో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు.సాంకేతికత, నూతన ఆవిష్కరణల్లో సహకారం, భాగ స్వామ్యం గురించి వారు చర్చిం చారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడినట్లు చెప్పారు. ఈ ఏడాది ఆరంభంలో యూఎస్ పర్యటన సందర్భంగా వాషింగ్టన్ డీసీలో మస్క్‌తో భేటీలో చర్చకు వచ్చిన అంశాలను ప్రస్తా వించినట్లు చెప్పారు. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించినట్లు తెలిపారు. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు భారత్ కట్టుబడి ఉంది అంటూ ప్రధాని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చల అంశం కొనసాగుతోన్న వేళ వీరిద్దరి మధ్య ఫోన్ సంభాషణ ఆసక్తికరంగా మారింది. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాన మంత్ర నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తోపాటు పలువురితో భేటీ అయ్యారు. ట్రంప్ కేబినెట్‌లో కీలక పాత్ర పోషిస్తున్న టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో సైతం మోదీ భేటీ అయ్యారు. బ్లేయర్ హౌస్‌లో బ్లెయిర్ హౌస్‌లో జరిగిన ఈ సమావేశానికి మస్క్ తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజ్యూర్‌లతో కలిసి వచ్చారు.

## మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బీఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి

సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ చేస్తోందని వివరించారు.

## టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదు




తిరుపతి (ఆకాంక్ష న్యూస్) : వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై కేసు నమోదైంది. టిటిడి గోశాలలో గోవుల మరణాలపై భూమన అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదు చేశారు. భానుప్రకాష్‌రెడ్డి ఫిర్యాదుతో భూమనపై పోలీసులు కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్ 353 క్లాజ్ 1, 299, 74 ఐటి యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి గోశాలలో గోవుల మృతిపై భూమన కరుణాకర్ రెడ్డి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో పాటు టిటిడిపై పలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

స్తంభాలు విరిగిపోయాయి. వర్షానికి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొన్ని చోట్ల గాలి వానకు చెట్లు విరిగిపడ్డాయి. దీంతో రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, లక్డీకపూల్, పంజాగుట్ట, సికింద్రాబాద్,కూకట్ పల్లి, బషీర్ బాగ్, అల్వాల్, బాల్ నగర్, ఏరియాల్లో గాలి దుమారం, రాళ్ళ వాన పడింది. గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, భారీ వర్షానికి ఎక్కడిక్కడ నీళ్లు నిలిచిపోయాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఒక్కసారిగా మారిన వాతావరణంతో పలు చోట్ల గాలి వాన కురిసింది. నగరంపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించాయి. సాయంత్రం 5 గంటల వరకు ఎండగా ఉన్న వాతావరణం.. ఒక్కసారిగా మారిపోయింది. చిమ్మ చీకట్లు అలుముకున్నాయి. దట్టమైన మేఘాలతో పగలే చీకట్లు అన్నట్లుగా వాతావరణం మారిపోయింది.

## లొంగిపోయిన 33 మంది నక్సల్స్

ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు.మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపైవిసిగిపోయి లొంగిపోతున్నట్టు వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'నియాద్ నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకానికి వీరంతా ఆకర్షితులైనట్టు చెప్పారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, స్క్వాడ్ సభ్యురాలైన ఆయన భార్య ముచాకి జోగి ఉన్నారని తెలిపారు. వరిలో రూ. 8 లక్షల అవార్డు ఉందన్నారు.మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి బుద్రాలపై ఒక్కక్కరిపై రూ. 5 లక్షల రివార్డు,మరో ఏడుగురిపై రూ. 2లక్షలు రివార్డు ఉందని తెలిపారు. లొంగిపోయిన మరికొందరికి భద్రతా బలగాలపై దాడుల్లో ప్రమేయం ఉందని చెప్పారు. కాగా, నక్సల్స్ లొంగుబాటులో జిల్లా పోలీసులు, జిల్లా రిజర్వ్ గార్డులు, సీఆర్‌పీఎఫ్, దాని అనుబంధ విభాగం కోబ్రా కీలక పాత్ర వహించారు.

# సుడిగుండంలా రామగుండం ట్రాఫిక్

## - నడిరోడ్డుపైనే రోడ్లపైనే ఆటోలు..విద్యాసంస్థల వాహనాలు
## - లోపిస్తున్న ట్రాఫిక్ పోలీసుల పారదర్శకత
## - పార్కింగ్ పై నగరపాలక సంస్థ నిర్లక్ష్యం

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : ఈ నగరానికి రావాలంటేనే భయం.... కార్లలో వచ్చేవారు ఎక్కడ పార్కింగ్ చేసుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి... ద్విచక్ర వాహనా దారులు రోడ్ల మార్జిన్లలో ఎక్కడపడితే అక్కడ నిలిపివేస్తారు. ప్రైవేటు వాణిజ్య సముదాయాల నిర్వాహకులు, బడబడ షాపింగ్ నిర్వాహకులు కనీసం పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోకుండా తమ వ్యాపారాలను నిర్వహిస్తూ రోడ్డుపైనే వాహనాలను నిలిపివేస్తూ దర్శనమిస్తుంటారు. నగరంలోని మోతాదుమించి ఆటోలు, ప్రైవేట్ బస్సులు సరకు రవాణా చేసే వాహనాలు తిరుగుతున్న పట్టించుకోరు. ఉదయం సాయంత్రం వేళ ప్రధాన కూడళ్ళలో కేసులు రాసే ట్రాఫిక్ సిబ్బంది రాకపోకలకు ఆటంకం కలిగించే అంశాలపై దృష్టి సారించారు.రామగుండం నగర పాలక సంస్థలో అస్తవ్యస్తమైన రోడ్లు, ఇష్ట రాజ్యాంగా తవ్వకాలు, ఎవరికివారు రోడ్ల ఆక్రమణ, మరోవైపు ఏ వీధిలో చూసిన తినుబండారాల బండ్లు ఇందుకోసం వచ్చేవారు రోడ్లపై అడ్డంగా వాహనాలను నిలిపివేస్తూ రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారు. రామగుండం ట్రాఫిక్ పై ఆకాంక్ష ప్రత్యేక కథనం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ ప్రణాళిక లేకపోవడం వాహనదారులకు పెద్ద శాపంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. నగరపాలక సంస్థ పార్కింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేయకపోవడం ఈ కష్టాలకు కారణం అవుతుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ పాలకవర్గాలు మారుతున్న నగరంలో అంతకంతకు ట్రాఫిక్ సమస్య జాఠిలమవుతున్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు వాహనదారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్, ఓల్డ్ అశోక్, స్వతంత్రచోక్, రిగల్ వంటి ఏరియాలలో ప్రధాన ఆసుపత్రులు ఎన్నో వ్యాపార సముదాయాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రోడ్ల మరమ్మత్తుల కారణం ఒకటైతే, అస్తవ్యస్తంగా ఆటోల పార్కింగ్, ద్విచక్ర వాహనాల నిలిపివేతతో ఆసుపత్రులకు వెళ్లే రోగులకు ఎమర్జెన్సీ అంబులెన్సులకు తీవ్ర ఇబ్బందిగా ట్రాఫిక్ మారుతుంది.దాదాపు మూడు లక్షల జనాభా కలిగిన ఈ రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో సరుకు రవాణా చేసే లారీలు ఇతర వాహనాలు ప్రైవేట్ బస్సులు మోతాదుకు మించి ఆటోలు, బయట ఊళ్లో నుంచి వచ్చి కిరాయి వాహనాలు, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బస్సులు సమయపాలన లేకుండా ఇష్టారాజ్యము తిరగడం వల్ల ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారుతుంది. చిత్తశుద్ధి ఉంటే చక్కదిద్దడం పెద్ద విశేషం కాదన్న చందంగా రామగుండం దగ్గర పాలక సంస్థ పరిస్థితి తయారయిందని పలువురు విమర్శిస్తున్నారు.






### వ్యాపార సముదాయాల భారీ వాహనాలతో ట్రాఫిక్ ఇబ్బందులు...??

వ్యాపార సముదాయాలకు సంబంధించిన భారీ వాహనాలు ప్రవేశించడానికి ఒక నిర్దిష్ట సమయం లేకపోవడంతో పాటు కొందరు వ్యాపార నిర్వహకులు, బడా వ్యాపారులు తమ ఇష్టానుసారంగా అడ్డువదుపు లేకుండా భారీ వాహనాలను ఎప్పుడు పడితే అప్పుడు లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ లలో వ్యాపార సముదాయాల ముందు రోడ్డుపైనే వాహనాలను నిలిపి సరుకులను దించడంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల ఎన్నో ఆరోపణలు వినిపిస్తున్నాయి.టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లు,ఇతర వ్యాపారాలకు సంబందించిన నిర్వాహకులు ప్రధాన రహదారులను ఆక్రమించి పెట్టుకోవడం కూరగాయలు పండ్ల విక్రయాలకు ప్రత్యేకంగా జోన్లు ఏర్పాటు చేయకపోవడం ఇబ్బందులను కలిగిస్తుందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

### నగరపాలక సంస్థ పరిధిలో పబ్లిక్ పార్కింగ్ ప్రదేశాలు ఏవి....??

పార్కింగ్ చేయడానికి వచ్చేవారు తమ వాహనాలను నిలుపుకోవడానికి ప్రధాన వర్తక, వాణిజ్య కేంద్రాల్లో నిర్దేశిత పబ్లిక్ పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు ఒక్కటి కూడా లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో షాపుల ఎదురుగా ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ రహదారుల వెంబడి వాహనాలు నిలిపివేయడం వంటి సమస్యకు కారణమవుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్ వంటి ప్రధాన వ్యాపార కూడళ్లలో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలుపుదల వేసి ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకపోవడం, వ్యాపార సముదాయాల్లో వాహనాలను ఇష్ట రాజ్యాంగా పార్కింగ్ చేయడం, తమ ఇష్టం వచ్చినప్పుడు ఎక్కడపడితే అక్కడ ఆటోలో నిలిపివేయడం వల్ల ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగడంతో పాటు రామగుండంలో ట్రాఫిక్ సుడిగుండంలా తయారవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు నగరపాలక సంస్థ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.





# గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

## - వడ్ల కొనుగోలులో పకడ్బంది చర్యలు
## - ప్రజా ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం
## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : గింజ కూడా కట్టింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, వడ్ల కొనుగోలులో పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరుపల్లి, ఎల్కలపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి, తక్కలపల్లి, పుట్నూర్, గుడిపల్లి, జయారం, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో చెల్లింపులు చేయబడతాయని ఎమ్మెల్యే వివరించారు.రైతులు ఎటువంటి మధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని విక్రయించవచ్చని సూచించారు. ప్రతి రైతుకు పూర్తి సమాచారం అందించేందుకు స్థానిక అధికారులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే అయినా తరువాత మూడు సీజన్లు గింజ కటింగ్ లేకుండా రైతులు వారి ధాన్యం కొనడం జరిగిందని ఈ నాలుగో సరి కూడా గింజ కటింగ్ ఉండదని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు రైతులు వారి ధాన్యము నుంచి క్వింటాలను 10నుంచి 15 కిలోల వరకు కొతబెట్టి రైతన్నను ఇబ్బందికి గురి చేశారని అన్నారు.ఈ నియోజకవర్గం ఈ వేసంగిలో కూడా మన ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రతి పంటకు సాగు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ దిష్టిబొమ్మ దగ్ధం



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ నేత మాజీ ఎంపీ అంజని కుమార్ యాదవ్ దిష్టిబొమ్మను బిజెపి నాయకులు అంబర్‌పేట తిలక్ నగర్ చౌరస్తాలో దగ్ధం చేశారు.. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ... గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పై అసభ్య పదజాలంతో అనుచిత వాక్యాలు చేయడంపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తను చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి రెండు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి. ఆనంద్ గౌడ్, కార్పొరేటర్ వై. అమృత, నందకిషోర్ యాదవ్, వినోద్ యాదవ్, శ్యామ్ రాజు, మధు యాదవ్, యశ్వంత్, ఎంబీ కిషోర్, ప్రశాంత్ జోషి, వనం రమేష్, బల్వీర్, మైలారం రాజు, నాగభూషణ చారి, జ్యోతి, లక్ష్మణ్, సురేష్ యాదవ్, ప్రవీణ్, భాస్కర్ యాదవ్, క్షీర్ సాగర్, అరవింద్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి సీబీఎస్ఈ పాఠశాలను గోదావరిఖనిలోనే ఏర్పాటు చేయాలి

## - టిఆర్ఎస్(డి) పార్టీ యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఈదునూరి నర్సింగ్




గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని చుట్టుపక్కల ప్రాంతంలో కార్మికులు, కార్మికేతరులు, వివిధ వర్గాల కుటుంబాల పిల్లల సౌకర్యార్థం సింగరేణి సీబీఎస్ఈ పాఠశాలను గోదావరిఖనిలో ఏర్పాటు చేయాలనీ సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ ను టిఆర్ఎస్(డి) పార్టీ యూత్ స్టేట్ సెక్రటరీ జనరల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జ్ ఈదునూరి నర్సింగ్ కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....సింగరేణి సంస్థ ద్వారా తక్కువ ఫీజుతో.. సెంట్రల్ సిలబస్ తో పాఠశాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను ఈ ప్రాంత పిల్లలకు అందించాలని లక్ష్యంగా సింగరేణి సంస్థ, స్వయంగా సెంట్రల్ సిలబస్ తో పాఠశాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అని అన్నారు. పాఠశాలను 8.ఇంక్లైన్ కాలని లో.. ఏర్పాటు చేస్తున్నందున గోదావరిఖనిలోనే అత్యధికంగా కార్మికులు, కార్మికేతరులు ఉన్నందున గోదావరిఖని ప్రాంతంలోనే సింగరేణి సీబీఎస్ఈ పాఠశాలను ఏర్పాటు చేయాలని సంస్థ సీ అండ్ ఎండి బలరాం నాయక్ గారిని విజ్ఞప్తి చేసారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో పురిటిలోనే శిశువు మృతి



ములుగు (ఆకాంక్ష న్యూస్) : ములుగు జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. డెలివరీ కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన గర్భిణీ మహిళా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గర్భంలోనే బిడ్డ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... విల్లా రవళి అనే గర్భిని మహిళ డెలివరీ కోసం ప్రభుత్వాసుపత్రికి వచ్చింది. దీంతో రవళిని పరీక్షించిన వైద్యులు ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. అయితే పురిటి నొప్పులు వస్తున్న సమయంలో రవళి ఆరోగ్యం సహకరించకపోవడంతో ఆపరేషన్ చేయాలని బంధువులు వైద్యులను అభ్యర్థించారు. అయినా పట్టించుకోకపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్తామని తెలిపిన వైద్యులు పట్టించుకోకుండా బలవంతంగా నార్మల్ డెలివరీ చేయడంతో పురిటిలోనే శిశువు మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే ఘటనపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా మృతి చెందిన శిశువును మా చేతిలో పెట్టి ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ వైద్యుల బెదిరించారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.




# ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

**- మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం**

**- దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్**

పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : ఓదెలలోని సెంట్రింగ్ వర్క్, (ఆర్టిస్ట్ ) కార్యక్రమాలు నిర్వహిస్తున్న రేగుల సువర్ణ – సదానందం దంపతులు గురువారం స్ఫూర్తి దాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. సువర్ణ సదానందం 25వ వివాహ దినోత్సవం సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంద్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెర్గు భీష్మాచారి, రాజమౌళి కి దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెల్లి రాజమౌళి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి కుమారులు హర్షవర్ధన్ పార్ధివన్ కూతురు మైథిలిపాటు కనికి రెడ్డి సతీష్ బైరి వినోద్. ఖ్యాతం మల్లేశం. సారంగం బంధువులు తదితరులు పాల్గొన్నారు. వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు నూక రమేష్ భీమనపల్లి పృథ్విరాజ్ చెరుకు శంకరయ్య అభినందించారు

# ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**– సన్నబియ్యంతో పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**– రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్**



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో పేద కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్.రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం. రైతులకు 2 లక్షల రుణమాఫీ. ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం.తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం. పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎస్సి వర్గీకరణకు. బడుగు బలహీన వర్గాల భావితరాల భవిష్యత్తు కోసం బిసిలకు42% రిజర్వేషన్.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.బిజెపి,బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక,జిర్ణించుకోలేక ప్రజలను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# రిక్షా కార్మికులకు మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలి

**- సీనియార్టీ ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కార్మికులుగా నియమించాలి**

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన మద్దెల దినేష్**



గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లో ర్యాగ్ పిక్కర్స్ కార్మికులుగా 101 రిక్షాలకు చెందిన 202 మంది కార్మికులు ర్యాగ్ పిక్కర్స్ గా 2002 సంవత్సరం నుంచి విధులు నిర్వహిస్తున్నారని వారికి మ్యాచింగ్ గ్రాంట్ నుంచి జీతాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...చెత్త రాహిత్య మున్సిపాలిటిగా తీర్చిదిద్దే వీరు ఇంటింటి ఆతిథ్యాన్ని తీసుకుంటూ మున్సిపల్ వారు ఇచ్చే మ్యాచింగ్ గ్రాంట్ పైన అతి తక్కువ వేతనాలతో జీవిస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన రిక్షా, ట్రాలీ / ర్యాగ్ పిక్కర్స్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకోలేక అనేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన అన్నారు.వారికి ఎలాంటి రక్షణ పరికరాలు ఇవ్వక అనారోగ్యాలకు గురై మంచాన పడిన కార్మికులు ఎందరో ఉన్నారని, ఐనా దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న వారి సమస్యలను తమరి ద్వారా పరిష్కంచాలని, సంబంధిత మున్సిపల్ అధికారులకు తెలిపిన నేటి వరకు వారి సమస్యలను పరిష్కారం కానందున తమరి దృష్టికి తీసుకవస్తున్నామని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా గతంలో మాదిరిగా అనగా 2004 సం?రం?లో మున్సిపల్ అధికారుల నుండి నోడల్ ఆఫీసర్లను నియమించి ర్యాగ్ పిక్కర్స్ కు కార్మికుల యూనియన్ తరుపున నాయకులను, కార్మికులను నెలకు ఒక సారి జరిగే సమావేశాలు ఉండేవని, వారి జీత భత్యాల సమస్య, పని విధానాలపైన, ఆరోగ్య సమస్యలపైన చర్చలు జరిగేవని, సమస్య పరిష్కారం అయ్యేదని ఆయన అన్నారు. గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. అదే విధంగా ర్యాగ్ పిక్కర్స్ కార్మికుల నుండి 70 మంది కార్మికులను సీనియార్టి ప్రకారంగా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా తీసుకున్నారు. మిగతా 130 మందిని కూడా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా నియమించి వారికి ఉ ద్యోగ భద్రత కల్పించగలరని, అదే విధంగా వారికి రావలసిన సంక్షేమ పథకాలను ఇప్పించగలరని ఆయన కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు.

# ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారం కేసులో కీలక మలుపు

**- యువతిపై అత్యాచారయత్నం అవాస్తవమని తేల్చిన పోలీసులు**




హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ఎంఎంటిఎస్ రైలులో యువతిపై అత్యాచారం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. గత నెలలో ఎంఎంటిఎస్ రైలులో తనపై అత్యాచారయత్నం జరిగిందని.. దాని నుంచి తప్పించుకొనే క్రమంలో రైలు నుంచి దూకినట్లు యువతి వెల్లడించింది. అయితే యువతిపై అత్యాచారయత్నం అవాస్తవమని పోలీసులు తేల్చారు. రైల్వే పోలీసులను యువతి తప్పుదారి పట్టించిందని విచారణలో నిర్ధారణ జరిగింది. ఎంఎంటిఎస్‌లో రీల్స్ చేస్తూ.. యువతి జారిపడినట్లు తేలింది. వాస్తవాన్ని దాచి పెట్టి.. తనపై అత్యాచారయత్నం జరిగిందని యువతి నమ్మించింది. దర్యాప్తులో 300లకు పైగా సిసిటివి కెమెరాలను రైల్వే పోలీసులు పరిశీలించారు. దాదాపు 120 మంది అనుమానితులను ప్రశ్నించారు. అనంతరం యువతిపై అత్యాచారయత్నం జరగలేదని రైల్వే పోలీసులు తేల్చారు.



# అవినీతి వెలుగులోకి వస్తుందంటే.. డ్రామాలకి తెరలేపుతోన్న వైసీపీ

**– వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్**

అమరావతి (ఆకాంక్ష న్యూస్) : అక్రమాలు, అవినీతి బయట పడుతుండటంతో వైసీపీ కుట్రలు చేస్తుందని వైద్య, విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. తమ అవినీతి వెలుగులోకి వస్తుందంటే..డ్రామాలకి వైసిపి తెరలేపుతోందని అన్నారు. సత్యసాయి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..సిట్, ఈడి కేసులు ఎదుర్కొంటున్న సమయంలో.. సున్నిత అంశాలపై రచ్చ చేయడం వైసిపికి అలవాటుగా మారిందని విమర్శించారు. హిందూ ధర్మంపై నమ్మకం లేనివారు%ౌ%టిటిడి సొమ్ము కాజేసిన వారు ఇలాంటివి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్ల అంశం వెలుగులోకి వస్తుండటంతో వైసిపి డ్రామాలని, దొంగ ఓట్ల వెనుక భూమన అభినయరెడ్డి హస్తం ఉందన్నారు. లడ్డూ కల్తీ కేసులు నిజాలు బయటికి వస్తున్నాయని సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఆపదలో ఆదుకునే వెలుగు సురభికి మనవత్వ సేవా పురస్కారం




గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : ఎందరో జీవితాలకు వెలుగునిస్తూ, ఆపదలో నేనున్నానని తనవంతుగా ఎంతోమందికి వెలుగు సామాజిక స్వచంద్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవలను అందిస్తున్న చైర్మన్ అండ్ ఫౌండర్ సురభి శ్రీధర్ ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు, తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆడిటోరియంలో 2025 మనవత్వ సేవా పురస్కారం అవార్డుకు ఎంపికయ్యారు.ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, కోడెల మంజుల, కోఆర్డినేటర్, లయన్ డాక్టర్, ఆకుల రమేష్, గౌరవ సలహాదారులు డాక్టర్, గూడూరు చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో. కోశాధికారి డాక్టర్ కుమారస్వామి. చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సురభి శ్రీధర్ మాట్లాడుతూ... వివిధ రంగాలలో సేవలందిస్తున్న సామాజిక సేవకులకు రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధాన కార్యక్రమాన్ని ఎంపికయ్యారు.ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ నిర్వహించడం జరిగిందన్నారు. అవార్డు రావడం పట్ల ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతోనే ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని అన్నారు. అలాగే వెలుగు సామాజిక స్వచ్ఛంద సేవ సంస్థకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. డా,సురభి శ్రీధర్ కు పురస్కారం రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

**కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని**

# మద్దతు ధర పొందాలి

**- ధాన్యం కొలుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో**

**- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

(ఆకాంక్ష న్యూస్)

మెదక్, ఏప్రిల్ 18 : కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని మెదక్ నియోజ కవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ మండ లం రాజిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సంబంధిత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు. వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.



## భారతీయుల సంస్కృతి, జ్ఞానానికి గుర్తింపు దక్కింది: ప్రధాని నరేంద్ర మోడీ


న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్ లో భగవద్గీతకు చోటు దక్కిందని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్యశాస్త్రానికి కూడా యునెస్కో గుర్తింపు పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కడంపై మోడీ స్పందించారు. భారతీయుల గొప్ప సంస్కృతి, జ్ఞానానికి గుర్తింపు దక్కిందన్నారు. భగవద్గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికతను, చైతన్యాన్ని పెంపొందించాయని, వారి అంతర్దృష్టులు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని తెలియజేశారు. ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.



## రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాం

### – స్పష్టం చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎందుకు పోటీచేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతూ బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్‌కు ఉందా? అని కిషన్ రెడ్డి అడిగారు. తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



## సోనియా, రాహుల్‌లు బెయిల్ మీద ఉన్న నిందితులు

### – కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించి రూ.2 వేల కోట్లు కాజేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. 2011లో యుపిఎ ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ కేసులో సిబిఐ దర్యాప్తు ప్రారంభమందన్నారు. కేసు నమోదైనప్పుడే.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు బెయిల్ పొందారని, సోనియా, రాహుల్‌లు బెయిల్ మీద ఉన్న నిందితులని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసుతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదని.. భారతీయ చట్టాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు వర్తించవా అని ప్రశ్నించారు. 12 ఏళ్ల విచారణ తర్వాత నేషనల్ హెరాల్డ్ కేసులో ఛార్జిషీట్ దాఖలైందని తెలిపారు.

# రైతుల ముఖాల్లో చిరునవ్వే మాకు ముఖ్యం

### – గతంలో పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారు
### – సన్న వడ్లకు బోనస్ అందించడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్
### – పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు





పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : రైతుల ముఖాల్లో చిరునవ్వే మాకు ముఖ్యం అని, గత పాలకులు కటింగ్ ల పేరిట రైతులను దోచుక తిన్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆరోపించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, ఐతరాజపల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని అన్నారు. అలాగే సెంటర్ లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామన్నారు. గత సీజన్ లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు గాను రూ.1.52 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు,కోన విన మల్ల రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్,దానాయక్ దామోదర్ రావు, డిపిఎం నాగేశ్వర్ రావు, ఏపిఎం లు, అధికారులు కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, కళ్ళేపల్లి జానీ, తిరుమల్ రావు, గుజ్జెట్టి వెంకన్న, బండారి రమేష్, బక్కయ్య, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పులి వెంకటేషం, బొజ్జ అజయ్, చంద్రయ్య,మురళి,విజేందర్, ఆర్నకొండ సాగర్, గడ్డం అనిల్, పోచంపల్లి రాజు, రమేష్, సతీష్, సంపత్ రావు, రాజు, సందీప్, చక్రధర్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరుపాలి

### ప్రధాని మోదీకి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ప్రధాని మోదీకి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధానిగా తన చిత్తశుద్ధి, బాధ్యతను నిరూపించుకోవాల్సిన సమయం ఇది అని కంచగచ్చిబౌలి భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపి కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలన్నారు. హెచ్‌సీయూలో జరిగిన విధ్వంసం విషయంలో మోదీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హెచ్‌సీయూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసంపై ప్రధాని మోదీ మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి అంశం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం అని కాంగ్రెస్ చేసిన ఆర్థిక మోసంపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ, ఆర్బీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐఓలకు ఆధారాలతో సహా తెలియజేశాం అని తెలిపారు. ఆర్థిక అవకతవకలు జరిగినట్టు కేంద్ర సాధికార కమిటీ కూడా నిర్ధారించిందని . స్వతంత్ర విచారణ చేయాలని కేంద్ర సాధికార కమిటీ సూచించిందన్నారు. ఆర్థిక అక్రమాలపై వెంటనే కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం. నిస్సిగ్గుగా, అక్రమంగా పర్యావరణ విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కంచ గచ్చిబౌలిలో రూ.10 వేల కోట్ల ఆర్థిక అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ప్రధానిగా పర్యావరణ పరిరక్షణ, నిర్వహణపై చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి కాదని, కుమ్మక్కు రాజకీయాలు చేయడం లేదని నిరూపించుకోవాలన్నారు.

# సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన న్యాయవాది కోవూరి



సంగారెడ్డి (ఆకాంక్ష న్యూస్) : సంగారెడ్డి బార్ అసోసియేషన్ అన్యువల్ డే వేడుకల్లో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన-న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. సంగారెడ్డి జిల్లా, ఎల్.ఎన్ కన్వెన్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్యువల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతన కమిటీని మరియు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క వేడుకలను సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, ప్రధాన న్యాయమూర్తులు, జీపీలు పీపీలు, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు మరియు మహిళ న్యాయవాదులు అందరూ కలిసి సంగారెడ్డి బార్ అసోసియేషన్ గొప్పతనాన్ని, ఘనతను తెలియజేస్తూ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. తదనంతరం అన్యువల్ డే సెలబ్రేషన్ వేడుకలను ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఘనంగా జరుపుకున్నారు.



# టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో ప్రధాని మోడీ టెలిఫోన్ సంభాషణ

### - టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అవకాశాలను మేము చర్చించాం: మోడీ

న్యూఢిల్లీ (ఆకాంక్ష న్యూస్) : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రపంచ కుబేరుడు, టెస్లా, స్పేస్ ఎక్స్ సిఇఒ ఎలాన్ మస్క్‌తో టెలిఫోన్ సంభాషణ జరిపారు. టెక్నాలజీ, సృజన రంగాల్లో భారత్, అమెరికా మధ్య సహకారం పటిష్ఠతలో పరస్పర ఆసక్తిని ఉభయులూ పునరుద్ఘాటించారు. భారతీయ విద్యుత్ వాహన విపణిలో ప్రవేశానికి టెస్లా అవకాశాలను అన్వేషిస్తున్నట్లు భావిస్తున్న సమయంలో ఉభయుల మధ్య టెలిఫోన్ సంభాషణ చోటు చేసుకున్నది. ఈ సంవత్సరం మొదట్లో వాషింగ్టన్ డిసిలో తమ గత సమావేశం నేపథ్యంలో ఉభయులూ విస్తృత శ్రేణి అంశాలపై చర్చించారు. తాము వివిధ అంశాలపై చర్చించినట్లు మస్క్‌తో సంభాషణ అనంతరం ప్రధాని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'ఎలాన్ మస్క్‌తో మాట్లాడాను. ఈ ఏడాది మొదట్లో వాషింగ్టన్ డిసిలో మా భేటీలో ప్రస్తావించిన విషయాలు సహా వివిధ అంశాల గురించి చర్చించాను. టెక్నాలజీ, సృజన రంగాల్లో సహకారానికి గల అపార అవకాశాలను మేము చర్చించాం' అని ఆయన తెలిపారు. 'ఆ రంగాల్లో యుఎస్‌తో మా భాగస్వామ్యాలను ముందుకు తీసుకుపోవడానికి భారత్ నిబద్ధమై ఉంది' అని మోడీ తెలియజేశారు. ప్రధాని మోడీ గత ఫిబ్రవరిలో తన రెండు రోజుల యుఎస్ పర్యటనలో ఎలాన్ మస్క్‌తో భేటీ అయ్యారు. ఆయన తన ముగ్గురు పిల్లలు ఎక్స్, స్ట్రైడర్, అజూరెలతో కలసి మోడీని కలుసుకున్నారు. ఆ సమావేశంలో ప్రధాని మోడీకి మస్క్ ఒక స్టార్‌షిప్ షట్కోణ ఉష్ణకవచ రేకును కానుకగా ఇచ్చారు. రానున్న మాసాల్లో ముంబయి సమీపంలో ఒక రేవుకు కొన్ని వేల కార్లను నౌకారవాణా చేయడం ద్వారా భారతీయ విపణిలోకి ప్రవేశించేందుకు టెస్లా సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. బ్లూమ్‌బెర్ నివేదిక ప్రకారం, ఈ ఏడాది మూడవ త్రైమాసికంలో ముంబయి, ఢిల్లీ, బెంగళూరులలో తమ అమ్మకాలు ప్రారంభించాలని టెస్లా యోచిస్తోంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్ఓ



విజయనగరం జిల్లా (ఆకాంక్ష న్యూస్) : విజయనగరం జిల్లా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. బొడ్డవలస పంచాయితీ వీఆర్ఓ శ్రీనివాసరావు 28 సెంటుల భూమిని మోటివేషన్ చేసేందుకు 13 వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఎసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. బొడ్డవలస గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో రైతు ఎసీబీ అధికారులును ఆశ్రయించారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా కార్యాలయంలో తనిఖీలు చేయగా వీఆర్వో నగదు తీసుకుంటుంగా అధికారులకు చిక్కాడు.

# ఏఐటీయుసి కృషితో రోటీ మేకర్ తిరిగి ప్రారంభం

### క్యాంటీన్‌ను సందర్శించిన నాయకులు

కోల్‌సిటి (గోదావరిఖని), ఏప్రిల్ 18 : సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ క్యాంటీన్ లో గతంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన రోటీ మేకర్ ను తిరిగి శుక్రవారం ప్రారంభించారు. రోటీ మేకర్ మిషన్ వృధాగా పడి తుప్పు పట్టిన నేపథ్యంలో, వాటిని తిరిగి బాగు చేసి ప్రారంభించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ వన్ యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కోరిన మేరకు యాజమాన్యం తిరిగి రోటీ మేకర్‌ను సంబంధించిన కంపెనీతో మాట్లాడి బాగు చేసి ప్రారంభం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శుక్రవారం జిడికె వన్ ఇంక్లైన్ క్యాంటీన్ ను వారు సందర్శించిన అనంతరం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అన్ని క్యాంటీన్ లలో చపాతీ కోసం రోటీ మేకర్ మిషన్ లను కొనుగోలు చేసి ప్రారంబించ లేదని, దీని వల్ల అవి వృధాగా పడి ఉన్నాయని వాటిని బాగు చేసి ప్రారంభించాలని కార్మికులు అడిగిన మేరకు వాటిని తిరిగి వాడుకలోకి తేవడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# భద్రతా దళాల ముందు లొంగిపోయిన 33 మంది నక్సల్స్



ఛత్తీస్‌గఢ్ (ఆకాంక్ష న్యూస్) : ఛత్తీస్‌గఢ్‌లో 33 మంది మావోయిస్టులు లొంగిపోయారు. శుక్రవారం సుక్మా జిల్లాలో భద్రతా దళాల ముందు 33 మంది నక్సల్స్ లొంగిపోయారని పోలీసులు తెలిపారు. వారిలో తొమ్మిది మంది మహిళలు సహా 22 మంది మావోయిస్టులు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్సెస్ (%జఞాఫీ%) సీనియర్ అధికారుల ముందు లొంగిపోయారు. తరువాత ఇద్దరు మహిళలు సహా 11 మంది నక్సల్స్ పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్ కు రూ. 49 లక్షల బహుమతిని అధికారులు అందించారు. ఈ సందర్భంగా సుక్మా పోలీసు సూపరింటెండెంట్ (%ఖఞా%) కిరణ్ చవాన్ మాట్లాడుతూ.. అమానవీయ మావోయిస్టు భావజాలం, స్థానిక గిరిజనులపై దౌర్జన్యాలతో నిరాశకు గురైన వీరంతా.. మావోయిస్టు క్యాడర్ ను బయటకు వచ్చారని సుక్మా తెలిపారు. మారుమూల గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'నియాద్ నెల్లనార్' (మీ మంచి గ్రామం) పథకం, లొంగిపోయిన నక్సల్స్ కు పునరావాస విధానం వారిని ఆకట్టుకున్నాయని అధికారి తెలిపారు.

# కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. బిజెపికి అభివృద్ధి పట్టదు

### - బిజెపి నేతలు ఇంకెన్నాళ్లు రజాకార్ల గురించి మాట్లాడతారు?
### - బిజెపి పార్టీపై టీపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఫైర్



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : బిజెపి పార్టీపై టీపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఫైరయ్యారు. కులం, మతం పేరుతో రాజకీయాలు తప్ప.. బిజెపికి అభివృద్ధి పట్టదని విమర్శించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు. బిజెపి నేతలు ఇంకెన్నాళు రజాకార్ల గురించి మాట్లాడతారు? ప్రశ్నించారు. వాళ్లు మతం గురించి తప్ప.. అభివృద్ధి గురించి ఎప్పుడైనా మాట్లాడారా? అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో సన్నం బియ్యం ఇస్తున్నామని.. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఇస్తున్నారా? నిలదీశారు. బిజెపి ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రాల్లో మోదీ ఫొటో పెట్టుకోవాలని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కాగా, హైదరాబాద్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంఐఎం పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ జీ హుజూర్ అంటూ సలాం కొడుతున్నాయని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎందుకు పోటీచేయడం లేదో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. మజ్లిస్ మోచేతి నీళ్లు తాగుతూ బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కేసీఆర్‌కు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. తాము రజాకార్ల వారసులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు.

# లింగపల్లి రైల్వే స్టేషన్‌లో గంజాయి పట్టివేత

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్18 : హైదరాబాద్ మహానగరంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన మత్తు పదార్థాలు పోలీసుల రైడులో దొరుకుతూనే ఉన్నాయి. తాజాగా లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో మరోసారి గంజాయి స్మగ్లింగ్ ఘటన చోటు చేసుకుంది. గంజాయి సరఫరాకు రైలు మార్గాన్ని ఎంచుకున్న ముఠా అనుమానిత ప్రవర్తనతో పోలీసులకి చిక్కింది. తనిఖీల్లో భాగంగా కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ఉన్న ఓ బ్యాగుపై అధికారులు దృష్టి సారించారు. ఆ బ్యాగు పరిశీలన చేయగా.. అందులో 13 ప్యాకెట్లుగా ప్యాక్ చేసిన 12 కిలోల గంజాయి ఉన్నట్లు రైల్వే పోలీసులు గుర్తించారు. ఇది సుమారు రూ. 6 లక్షల విలువచేసే గంజాయిగా అధికారులు తెలిపారు. దీనితో ఇప్పుడు ఈ బ్యాగును ఎవరు ఉంచారన్న కోణంలో రైల్వే పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో గంజాయి తరలింపుకు రైలు మార్గం ఎక్కువగా ఉపయోగపడుతోందని పోలీసులు భావిస్తున్నారు.



# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేపడతాం

మంథని రూరల్, (ఆకాంక్ష న్యూస్) : వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరిస్తామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పేర్కొన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంకటాపూర్, అడవిసోమన్ పల్లి, ఖాన్ సాయి పేట్, సిరిపురం, గుంజపడుగు, నాగారం, కన్నాల, విలోచవరం, సూరయ్యపల్లి, కాకర్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆరెంద కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ గడ్డం పోచం, మల్లారం కేంద్రాన్ని డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, స్వర్ణపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ సిరిమూర్తి ఓదెలు, నాగేపల్లి కేంద్రాన్ని డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలోనే అధిక మొత్తంలో ధాన్యం సేకరిస్తామని, కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూన్నామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు ఊట్ల అనిల్, మానేం సత్యనారాయణ, కొండ మహేందర్, జనగామ సడువలి, కొటారి బాపు,మండపు మధు, కుడుధుల కోటయ్య, సత్యనారాయణ, మహదేవ్, మాసిరెడ్డి రాజిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, గూడెపు శ్రీనివాస్, తాళ్ళ సత్యనారాయణ, మహేందర్, బెజ్జెంకి మల్లయ్య, బొమ్మ సత్తయ్య, రమేష్, సంఘ కార్యదర్శి మామిడాల ఆశోక్ కుమార్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుని వైద్యానికి వెస్పో ట్రస్ట్ ఆర్థిక సహాయం



తూర్పు గోదావరి జిల్లా (ఆకాంక్ష న్యూస్) : ధవళేశ్వరం కు చెందిన మందరపు సీతారామ్ (67) గతంలో మోటార్ మెకానిక్‌గా జీవనోపాధి సాగించారు. గుండె సంబంధిత సమస్యల కారణంగా వృత్తిని వదిలివేసి రెండు సంవత్సరాల క్రితం ఏంజియోప్లాస్టీ శస్త్రచికిత్స చేయించుకున్నారు. కానీ ఆర్థిక ఇబ్బందుల కారణంగా అవసరమైన మందులు సకాలంలో వాడలేక పోయారు. దీని ఫలితంగా గతంలో చికిత్స చేసిన రెండు వాల్వులు దెబ్బ తినడంతో పాటు మరో వాల్వ్ కూడా పూర్తిగా పని చేయకుండా పోయింది. దీనివల్ల ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారి అత్యవసరంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ పథకం కింద కవర్ కాని అనేక అదనపు ఖర్చులు రావడంతో ఆయన బంధువుల సహాయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఆయన బంధువుల ఇంట్లో అద్దె లేకుండా నివసిస్తున్నారు. రెండు ప్రధాన హృదయ శస్త్రచికిత్సల అనంతరం కూడా అవసరమైన మందులు కొనలేని పరిస్థితిలో ఆయన ఉన్నారు. అంతేగాక, రెగ్యులర్ ల్యాబ్ టెస్టులు చేయించుకోవడం కూడా ఆయనకు సాధ్యం కావడం లేదు! ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన నాయకుల ద్వారా వెస్సో ట్రస్ట్ ను సంప్రదించి బైపాస్ సర్జరీ తర్వాతి చికిత్సకు కావలసిన ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయవలసిందిగా ఆయన కోరగా, వెస్సో ట్రస్టీలు స్పందించి ఆయన వైద్యానికి అర్థిక సహాయంగా 42,500/-ల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న సీతారామ్ కు తమ తమ విరాళాలు అందజేసి ఆపన్న హస్తము అందించిన గౌరవదాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ఆరోగ్యం

## షుగర్ వ్యాధిలో కొత్త రకం..భయాందోళనలు పుట్టిస్తున్న





షుగర్ వ్యాధి లేదా డయాబెటిస్ పేరు వింటేనే చాలామంది హడలెత్తిపోతారు. మనదేశంలో కోట్ల మందిని వేధిస్తున్న సమస్య ఇది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్నది కూడా మన దేశంలోనే. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ రాజధాని అని కూడా పిలుస్తుంటారు. అయితే ఇప్పటిదాకా మనకు తెలిసిన డయాబెటిస్ లేదా మధుమేహం రెండు రకాలు మాత్రమే. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ గురించి మాత్రమే ఇప్పటిదాకా సామాన్య జనానికి తెలిసేది. అయితే టైప్ 5 డయాబెటిస్ ఇప్పుడు కొత్తగా తెరపైకి వచ్చింది. పోషకాహార లోపం ఉన్న టీనేజర్లు, యువకులను ఎక్కువగా బాధిస్తున్న ఓ కొత్త రకం డయాబెటిస్ ను సైంటిస్టులు గుర్తించారు. ఏప్రిల్ 7,2025 నుంచి ఏప్రిల్ 10 వరకు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ 2025 వేదికగా ఇంటర్నేషన్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని అధికారికంగా టైప్ 5 డయాబెటిస్ గా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి టైప్ 5 డయాబెటిస్ బారిన పడ్డారని అంచనా. వీరిలో ఎక్కువగా ఆసియా,ఆఫ్రికా దేశాలకు చెందినవాళ్లే ఉన్నట్లు అంచనా. ఆశ్చర్యకరంగా..చాలామందికి ఇన్సులిన్ కూడా అసరం లేకుండా ఉంది. వాస్తవానికి టైప్ 1 డయాబెటిస్ లో ఇంజెక్షన్లు తప్పనిసరి కానీ దీని పరిస్థితి వేరుగా ఉంది.

ఈ రకమైన డయాబెటిస్ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎప్పటినుంచో ఉన్నప్పటికీ సరైన అవగాహన లేక చాలామంది దీన్ని టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ గా పొరబడ్డారు. అయితే ఇప్పుడు డాక్టర్ మెరెడిత్ హాక్సిన్ నేతృత్వంలోని పరిశోధనలు ఈ వ్యాధికి ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చింది. టైప్ 5 డయాబెటిస్ అంటే ఏమిటి? సాధారణంగా దీనిని పోషకాహార లోపం సంబంధిత డయాబెటిస్ అని కూడా అంటారు. చిన్న వయస్సులో సరైన పోషహాకారం అందని బలహీనంగా ఉండే వ్యక్తు..టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం,ఇన్సులిన్ నిరోధకతతో ముడిపడి ఉండగా..టైప్ 5 డయాబెటిస్ మాత్రం పోషకాహారం సరిగ్గా లేకపోవడం వల్ల క్లోమం సరిగ్గా డెవలప్ అవకపోవడం వల్ల వస్తుంది. టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లలో ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువ ఉంటుంది..అయితే టైప్ 2 డయాబెటిస్ వాళ్లలో ఉండే మాదిరి శరీరం ప్రతిస్పందించకపోవడంలా ఉండదు. అందుకే టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లకి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అక్కర్లుదు. కేవలం నోటి మెడిసిన్ తోనే దీన్ని కంట్రోల్ చేయవచ్చు.

## మహారాష్ట్ర స్పెషల్ కంద పోహా..








మహారాష్ట్రలో చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ లోకి కంద పోహా తింటుంటారు. దీనిని అటుకుల ఉప్మా అని మన దగ్గర అంటుంటారు. దీనిని బ్రేక్ ఫాస్ట్ గా,డిన్నర్ గా లేదా స్నాక్ గా ఎలా అయినా తినొచ్చు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారికి నచ్చే వంటకం ఇది. ఒక్కసారి టేస్ట్ చేశారంటే మాత్రం మళ్లీ మళ్లీ చేసిపెట్టాలని ఇంట్లోవాళ్లని సతాయించడం గ్యారెంటీ. మహారాష్ట్ర స్పెషల్ కంద పోహాని ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇప్పుడు చూద్దాం.

కంద పోహా తయారీకి కావలసిన పదార్థాలు -అటుకులు -బంగాళదుంప -పల్లీలు -ఆయిల్ -నిమ్మరసం -పచ్చిమిర్చి తరుగు -ఉల్లిపాయ తరుగు -కరివేపాకు -కొత్తిమీర తరుగు.

-ఆవాలు -జీలకర్ర -ఇంగువ -పసుపు -ఉప్పు -చక్కెర.

కంద పోహా తయారీ విధానం -ముందుగా 2 కప్పుల అటుకులని జల్లెడలో వేసి బాగా జల్లించుకోవాలి. -తర్వాత అటుకులలో 300 %ఎశ్రీ% నీళ్లు పోసి ప్రతి అటుకు తడిచేలా బాగా కలిపి పావుగంటసేపు పక్కన పెట్టుకోండి. ఎక్కువ నీళ్లు పోశారంటే ముద్ద అయిపోతుంది. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో పావు కప్పు పల్లీలు వేసి తక్కువ మంట మీద ఎర్రగా వేపుకోవాలి. వేగిన పల్లీలను ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

-తర్వాత అదే నూనెలో 1 టీస్పూన్ ఆవాలు వేసి చిటపటలాడేదాకా వేగాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 2 పచ్చిమిర్చి సన్నని తరుగు,రెండు చిటికెళ్ల ఇంగువ,2 రెమ్మల కరివేపాకు వేసి వేపుకోవాలి. -తర్వాత అందులో రెండు ఉల్లిపాయల సన్నని తరుగు వేసి 2 నిమిషాలు వేపుకోవాలి. ఉల్లిపాయలు మరీ మెత్తబడేదాకా వేపకూడదు. -తర్వాత అందులో చెక్కు తీసి చిన్నగా కట్ చేసిన 1 బంగాళదుంప ముక్కలు, చిటికెడు పసుపు, సరిపడా ఉప్పు, ముప్పావు టీస్పూన్ చక్కెర వేసి బంగాళదుంప ముక్కల్లో పచ్చివాసన పోయేదాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి బాగా కలిపి మూతపెట్టి మీడిమం మంటమీద మగ్గనివ్వాలి. దీనికి 7-8 నిమిషాల సమయం పడుతుంది.

-తర్వాత అందులో తడిపి ఉంచుకున్న అటుకులు వేసి మొత్తం కలిసేలా కలుపుకోవాలి. -తర్వాత పాన్ అంచుల వెంట 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కదపకుండా మూతపెట్టి మీడిమం మంటమీద 5-6 నిమిషాలు అలా వదిలేయండి. -తర్వాత స్టవ్ ఆపేసి అందులో వేయించుకున్న పల్లీలు, కొత్తిమీర తరుగు, నిమ్మరసం పిండి బాగా కలపండి. అంతే కంద పోహా రెడీ.

## కూరగాయలే అవసరం లేని రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు..





రాయలసీమ అంటే చాలామందికి అక్కడివాళ్లు చేసే మర్యాదలు, ఫ్యాక్షన్ వంటివి మనసులో మెదలుతూ ఉంటాయి. ఇప్పుడైతే అక్కడ ఫ్యాక్షన్ కనుమరుగైందని చెప్పొచ్చు. రాయలసీమ అంటే వంటలకు కూడా చాలా చాలా ఫేమస్. రాయలసీమలో పుట్టినవాళ్లకి మిగతా ప్రాంతం వాళ్లకన్నా కొంచెం ఎక్కువగానే పౌరుషం ఉంటుందని సహజంగా అంటుంటారు. అయితే చాలామంది సీమ ప్రజలు దీనికి తాము తినే ఫుడ్ కారణమని కూడా చెబుతుంటారు. రాయలసీమలో చాలామంది తరుచుగా తినే ఎండుమిర్చి పప్పు మీరెప్పుడైనా తిన్నారా? తినకపోతే ఖచ్చితంగా ట్రై చేసి తీరాల్సిందే. అన్నం లేదా జొన్న రొట్టెలలో రాయలసీమ స్టైల్ లో తయారుచేసే ఎండుమిర్చి పప్పుని కలుపుకుని తింటుంటే స్వర్గమే. రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎండుమిర్చి పప్పు తయారీకి కావలసిన పదార్థాలు -ఆయిల్ -కందిపప్పు -చింతపండు -ఉల్లిపాయ -ఎండుమిర్చి -ఆవాలు -ధనియాలు -వెల్లుల్లి -శెనగపప్పు -మినపప్పు -జీలకర్ర -పసుపు -చింతపండు -కరివేపాకు -కొత్తిమీర.

ఎండుమిర్చి పప్పు తయారీ విధానం -ముందుగా కుక్కర్ 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో అరకప్పు కందిపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించండి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, పావు టీస్పూన్ పసుపు, కొద్దిగా చింతపండు, 10-12 కారంగా ఉండే ఎండుమిర్చి ముక్కలు వేసి వేయించండి.

-కొద్దిగా ఉల్లిపాయలు,ఎండుమిర్చి వేగినత తర్వాత అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఆగండి. -తర్వాత మూతతీసి దానిని పప్పు గుత్తితో మెత్తగా మాష్ చేయాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి లేదా నూనె వేడి చేసి అందులో పావు చెంచా మెంతులు వేసి ఎర్రగా వేయించాలి. -మెంతులు వేగి తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అర టీస్పూన్ నలిపిన ధనియాలు, 5 కచ్చిపచ్చిగా దంచిన వెల్లుల్లి, 1 టీస్పూన్ శెనగపప్పు, 1 టీస్పూన్ మినపప్పు, అర టీస్పూన్ జీలకర్ర, 1 రెబ్బ కరివేపాకు వేసి తాళింపు ఎర్రగా వేపుకోవాలి. -తర్వాత మెత్తగా మాష్ చేసిన పప్పుని తాళింపు బాండీలో వేసుకొని,ఇందులోని రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. -తర్వాత కొద్దిగా కొత్తిమీర చల్లి దించుకోవడమే. అంతే ఎండుమిర్చి పప్పు రెడీ. పప్పు మరీ గట్టిగా అనిపిస్తే కొంచెం వేడి నీళ్లు కలుపుకోండి.

## అలేఖ్య చిట్టి పికిల్స్ చికెన్ పచ్చడి ఎలా చేసుకోవాలో తెలుసా?



చికెన్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 1 కేజీ నూనె - 1/2 కేజీ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు ఉప్పు - 50 గ్రాములు పసుపు - 1 టీ స్పూన్ కారం - 50 గ్రాములు (లేదా మీ రుచికి తగినంత) మెంతి పొడి - 1 టేబుల్ స్పూన్ ఆవాల పొడి - 2 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - 8-10 (చిన్నగా కట్ చేసుకోవాలి) కరివేపాకు - కొద్దిగా ఆవాలు - 1 టీ స్పూన్


చికెన్ పచ్చడి తయారీ విధానం: చికెన్ పచ్చడి తయారీకి ముందుగా మంచి, బోన్ లెస్ చికెన్ తీసుకోవాలి. ఈ చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ముక్కలన్నీ సమాంతరంగా ఉండేలా చేసుకోవాలి. అలాంటప్పుడే చికెన్ పచ్చడి తయారైన తరువాత ముక్కలు సరిగ్గా దంతాల కింద తగులుతాయి. అలాగే తిన్న ఫీలింగ్ కలుగుతుంది.

ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని చిన్న చిన్నగా కట్ చేసుకున్న చికెన్ ముక్కలను అందులో వేసుకోవాలి. ఇప్పుడు అందులో ఉప్పు, పసుపు వేసుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి కడాయి తీసుకొని అందులో చికెన్ వేపుకోవడానికి సరిపడా నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. అందులో చికెన్ ముక్కలను వేసుకొని వేయించుకోవాలి. ఆ చికెన్ ముక్కలు దోరగా, క్రిస్పీగా ఉండే విధంగా వేయించుకోవాలి.

ఇప్పుడు అదే నూనెలో ఆవాలు వేసుకోవాలి. ఆవాలు చిటపటలాడిన తరువాత అందులో కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ తరువాత అల్లం పేస్ట్ వేసుకొని, అది పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించుకోవాలి.

ఇప్పుడు అందులో ఫ్రై చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేసుకోవాలి. అలాగే ఇప్పుడు దానిపై ఉప్పు, కారం, మెంతుల పొడి, ఆవాల పొడి వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు అంతా చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకుంటూ ఉండాలి. ఆ తరువాత దానిపై ఒక నిమ్మకాయను కోసి దాని రసాన్ని పోసుకోవాలి. ఇప్పుడు మరోసారి బాగా కలిపి గ్యాస్ ఆఫ్ చేసుకొని పచ్చడిని కిందకు దించుకోవాలి. పచ్చడి పూర్తిగా చల్లారిన తరువాత దానిని ఒక సీసాలో నిల్వ చేసుకోవాలి. అంతే ఎంత రుచికరమైన అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమస్.. చికెన్ పచ్చడి సిద్ధమైనట్లే. ఈ స్టోరీలో మేము ఎవరినీ కించపరచడం లేదు. కేవలం వినోదం కోసం, మరియు మీకు చికెన్ పచ్చడిని ఎలా చేసుకోవాలి అనేది వివరించాము అంతే. ఇది కేవలం ఎడ్యుకేషన్ పర్పస్ కోసం మాత్రమే. ఎవరినీ కించపరిచేందుకు కాదు.

# సినిమా న్యూస్



## ‘సౌత్ లో గుడి కట్టాలి’.. దబిడి దిబిడి బ్యూటీ వింత కోరిక!



బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో పోస్టులతో, ఇంటర్వ్యూల్లో కామెంట్స్ తో ట్రెండింగ్ లో ఉంటుంది అమ్మడు. ఇప్పుడు మరోసారి తన వ్యాఖ్యలతో నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. అసలేం జరిగింది.. ఊర్వశి రౌతేలా ఏమందంటే.. తాజాగా ఊర్వశి ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ సమయంలో తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని తెలిపింది అమ్మడు. “ఉత్తరాఖండ్ స్టేట్ లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు ఎవరైనా బద్రీనాథ్ టెంపుల్ కు వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ఈసారి నా గుడి కూడా సందర్శించండి” అని తెలిపింది. “ఢిల్లీ యూనివర్సిటీలో నా ఫోటోకు పూలమాల వేసి దండమామాయి ని అంతా పిలుస్తారు. ఆ విషయం తెలిసి నేను షాకయ్యాను. వార్తలు కూడా వచ్చాయి. కావాలంటే చదివి తెలుసుకోవచ్చు. అయితే నాకు సౌత్ లో మంచి అభిమానులు ఉన్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తో యాక్ట్ చేశాను” అంటూ గుర్తు చేసుకుంది. అందుకే సౌత్ లో కూడా తనకు గుడి కట్టాలని ఆశిస్తున్నట్లు తెలిపింది ఊర్వశి. అదే సమయంలో మరి మీ గుడికి వచ్చిన వారు మీ ఆశీర్వాదం తీసుకుంటారా? అని యాంకర్ అడగ్గా.. ఆమె ఆసక్తికరం సమాధానం ఇచ్చింది. అది ఆలయమని, అన్ని గుడుల్లో ఏమేమి జరుగుతాయో అక్కడ కూడా అవే జరుగుతాయని చెప్పడం గమనార్హం.మొత్తానికి ఇప్పుడు ఊర్వశి కామెంట్స్ ఫుల్ వైరల్ గా మారాయి. ఆమె ఇంటర్వ్యూ వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. దీంతో నెటిజన్లు ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. ఊర్వశి మేడమ్.. ఇదేం వింత కోరిక అని అడుగుతున్నారు. ఆమె ఏదో భ్రమలో ఉందేమో అని అంటున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. సింగ్ సాబ్ ది గ్రేట్ మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చింది ఊర్వశి రౌతేలా. తన అందచందాలతో మెప్పించిన అమ్మడు.. తెలుగులో కూడా సందడి చేసింది. రీసెంట్ గా బాలయ్య డాకు మహారాజ్ మూవీలో దబిడి దిబిడి సాంగ్ తో అలరించిందనే చెప్పాలి. అంతకుముందు వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద వంటి పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ లో మెరిసింది. ఇప్పుడు టెంపుల్ కావాలనే వింత కోరికతో వార్తల్లో నిలిచింది.

## విదేశీయుడితో స్టార్ కూతురు ఎంగేజ్మెంట్..!




సౌత్ స్టార్ హీరో అర్జున్ సర్జా కూతురు అంజన ఓ విదేశీయుడితో ఎంగేజ్మెంట్ పూర్తి చేసుకుంది. అర్జున్ సర్జా రెండో కుమార్తె అంజన కొన్నాళ్లుగా ప్రియుడితో ప్రేమలో ఉంది. ఐతే లేటెస్ట్ గా ఇటలీలో వీరి ఎంగేజ్మెంట్ కార్యక్రమం జరిగింది. కేవలం కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ నిశ్చితార్థం జరిగినట్టు తెలుస్తుంది. ఐతే అర్జున్ సర్జా కూతురు అంజన ఎంగేజ్మెంట్ చేసుకున్న ఆ విదేశీయుడి పూర్తి వివరాలు మాత్రం ఇంకా బయటకు రాలేదు. అంజన తన సోషల్ మీడియాలోనే 13 ఏళ్ల తర్వాత కల నెరవేరింది అంటూ ఒక ఈ ఎంగేజ్మెంట్ పోస్ట్ పెట్టారు. అంటే అంజన అతనితో 13 ఏళ్లుగా రిలేషన్ షిప్ లో ఉందా అంటూ చెప్పుకుంటున్నారు. అర్జున్ సర్జాకి ఇద్దరు కూతుళ్లు. పెద్ద అమ్మాయి ఐశ్వర్యకు లాస్ట్ ఇయర్ నటుడు ఉమాపతి రామయ్యని ఇచ్చి పెళ్లి చేశాడు. అంతకుముందు ఐశ్వర్యతో అర్జున్ ఒక సినిమా చేయాలని ప్రయత్నించారు. ఐశ్వర్య కూడా హీరోయిన్ గా రాణించాలని అనుకుంది. కానీ ఎందుకో మళ్లీ ఆ ప్రయత్నాలను ఆపేసింది. ఐశ్వర్య మ్యారేజ్ లాస్ట్ ఇయర్ కాగా లేటెస్ట్ గా అంజన ఎంగేజ్మెంట్ కూడా పూర్తైంది. త్వరలోనే అంజన పెళ్లి ఉంటుందని తెలుస్తుంది. అర్జున్ సర్జా ప్రస్తుతం సౌత్ లో డిఫరెంట్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఎలాంటి పాత్ర అయినా సరే అవలీలగా చేయగల నటుడు అర్జున్. ముఖ్యంగా ఒకప్పుడు హీరోగా ఎన్నో గొప్ప సినిమాలు చేసిన ఆయన ఆ తర్వాత విలన్, స్పెషల్ రోల్స్, సపోర్టింగ్ రోల్స్ చేస్తూ వచ్చారు.

## అందమైన ప్రకృతిలో అందాల ప్రగ్యా



తమిళ్ మూవీ ‘విరాట్టు’తో 2014లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈమె మొదటి సినిమా కంచె అనుకుంటారు. కానీ అంతకు ముందు ఈమె మిర్చిలాంటి కుర్రాడు అనే సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ఆ సినిమా విడుదల అయిన తర్వాతే క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా నటించిన ‘కంచె’ సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక చేశారు. కంచె సినిమా విడుదలైన వెంటనే ప్రగ్యా జైస్వాల్‌కి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కింది. ఆ సినిమాలో అందంతో పాటు నటనతో మెప్పించడంతో రాబోయే కాలంలో కాబోయే స్టార్ హీరోయిన్ అంటూ చాలా మంది ప్రగ్యాను ఆకాశానికి ఎత్తారు. కానీ ఆమెకు కాలం కలిసి రాలేదు. కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ చాలా సినిమాలు చేసింది. కానీ పెద్ద విజయాలను మాత్రం సొంతం చేసుకోలేక పోయింది. ఒక వేళ సినిమాలు సక్సెస్ అయినా ఆమెకు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. మొత్తంగా ప్రగ్యా జైస్వాల్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌లను సొంతం చేసుకోలేదు, అంతే కాకుండా స్టార్ హీరోలకు జోడీగానూ సినిమాలో నటించే అవకాశాలు దక్కించుకోలేక పోయింది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోల కారణంగా మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈమెకు దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్ ఉన్నారు. దాంతో ఈమె ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతున్నాయి. తాజాగా నేపాల్‌లోని ఖాట్మండ్‌కి వెళ్లింది. అక్కడ తీసుకున్న ఫోటోలను షేర్ చేసింది. వైట్ టాప్‌ను ధరించి, బ్లూ లైట్ జీన్సు ధరించిన ప్రగ్యా జైస్వాల్ మరోసారి ఆకట్టుకుంది. తన గత ఫోటో షూట్స్ మాదిరిగానే ఈ ఫోటోలతోనూ ప్రగ్యా చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందమైన ప్రగ్యా జైస్వాల్ అందమైన ప్రకృతి మధ్య ఫోటోలు దిగితే లైక్ చేయకుండా ఎలా ఉంటాం అంటూ చాలా మంది ఈ ఫోటోలకు తెగ లైక్ చేస్తున్నారు. ఈమె ఫోటోలు షేర్ చేసిన కొన్ని గంటల్లోనే వేల కొద్ది లైక్స్ నమోదు అయ్యాయి. మీరు చాలా అందంగా ఉన్నారు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ప్రగ్యా అందాలపై ప్రశంసలు కురిపిస్తూ కామెంట్ చేస్తున్నారు. 1991లో జన్మించిన ఈ అమ్మడు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. పూణేలోని సింబియోసిస్ లా స్కూల్ నుంచి విద్యను పూర్తి చేసిన ఈమె సింబియోసిస్ విశ్వ విద్యాలయంలో చదివింది. ఆ సమయంలోనే మోడలింగ్‌పై ఆసక్తితో ఉంది. ప్రస్తుతం తెలుగులో పెద్దగా సినిమా ఆఫర్లు దక్కించుకోలేక పోతున్న ఈమె ఇతర భాషల్లోనూ అడపా దడపా సినిమా ఆఫర్లు దక్కించుకుంటుంది.

## కమల్ పొన్నియిన్‌కి విక్రమ్ నో ఎందుకు చెప్పాడు..?



తమిళ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన ‘పొన్నియన్ సెల్వన్’ సినిమా 2022లో మొదటి పార్ట్, 2023లో రెండో పార్ట్ వచ్చిన విషయం తెల్సిందే. తమిళనాట రెండు పార్ట్‌లకు మంచి స్పందన దక్కింది. తమిళనాట అత్యధిక వసూళ్లు సొంతం చేసుకున్న సినిమాల జాబితాలో పొన్నియన్ సెల్వన్ నిలిచింది. ఆ సినిమాలో విక్రమ్, ఐశ్వర్య రాయ్, జయం రవి, ఐశ్వర్య లక్ష్మీ, కార్తీ ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు నటించిన విషయం తెల్సిందే. విక్రమ్ రెండు పార్ట్‌ల్లోనూ కీలక పాత్రలో కనిపించాడు. ఆదిత్య కరికాలన్ పాత్రలో విక్రమ్ నటించి మెప్పించాడు. కెరీర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్‌తో విక్రమ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచిన విషయం తెల్సిందే. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియన్ సెల్వన్ సినిమాను చేయడం తన అదృష్టం అంటూ విక్రమ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు. అయితే అదే పొన్నియన్ సెల్వన్ ప్రాజెక్ట్‌లో దాదాపు మూడు దశాబ్దాల క్రితం నటించే అవకాశం దక్కింది. కానీ ఆ సమయంలో విక్రమ్ నో చెప్పాడట. ఇటీవల తన బర్త్‌డే సందర్భంగా ఒక జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విక్రమ్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పొన్నియన్ సెల్వన్ నవల రైట్స్‌ను 1980ల్లో కమల్ హాసన్ తీసుకున్నారు. ఆ సమయంలో రజనీకాంత్‌తో పాటు సత్యరాజ్, ప్రభులతో సినిమాను రూపొందించాలని అనుకున్నాడు. కానీ ఆ సమయంలో ప్రాజెక్ట్ సినిమాగా కార్యరూపం దాల్చలేదు. పొన్నియన్ సెల్వన్‌ను సినిమాగా తీసుకు రాలేక పోయిన కమల్ హాసన్ టీవీ సిరీస్‌గా తీసుకు వచ్చే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో విక్రమ్‌ను సంప్రదించాడట. కానీ విక్రమ్ నో చెప్పాడట. సినిమాల్లో నటిస్తున్న విక్రమ్ ఆ సమయంలో టీవీ సిరీస్‌లో నటించేందుకు నో చెప్పాడట. టీవీ సిరీస్ ప్రపోజల్‌ను విక్రమ్ ముందు ఉంచిన కమల్ హాసన్ నీకు ఇష్టం వచ్చిన పాత్రను ఎంపిక చేసుకోమంటూ ఆఫర్ ఇచ్చాడట. ఒక రోజు తర్వాత కమల్ వద్దకు వెళ్లి ఈ ప్రాజెక్ట్‌లో నటించాలని అనుకుంటున్నాను. కానీ అది సినిమాగా వచ్చినప్పుడు మాత్రమే నటిస్తాను అంటూ సున్నితంగా కమల్ హాసన్ ఆఫర్‌ను తిరస్కరించాడట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com